తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి





## ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు

**చింతపల్లి నవంబర్ 08 ప్రభాతవార్త**



తెలంగాణ టిపిసిసి రా ష్ట్ర అధ్యక్షుడు యనమల రేవంత్‌రెడ్డి జన ్మదినాన్ని పురస ్కరించుకొని మంగళవారం మాల్ వెంకటేశ్వరనగర్‌లో ఎంపిపి కొండూరు భవాని పవన్‌కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా టపాకాయలు పేల్చి కార్యకర్తలు వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టిపిసిసి మెంబర్ కేతావత్ భీల్యానాయక్ హాజరై కార్యకర్తలతో కేక్ చేయించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర పిసిసి అధ్య క్షుడు రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టడం ఖాయమనా ్నరు.

## శుభాకాంక్షలు తెలిపిన భీల్యానాయక్

**చింతపల్లి నవంబర్ 08 ప్రభాతవార్త**



తెలంగాణ రాష్ట్ర పిసిసి అధ ్యక్షులు యనముల రేవంత్‌రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని మంగళవారం హైద్రాబాద్‌లోని టిపిసిసి మెంబర్ కేతావత్ భీల్యానాయక్‌తో మరికొంత మంది కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు రేవంత్‌రెడ్డి గృహంలో కలుసుకొని పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. వీరి వెంట మోతీలాల్, కిషన్‌నాయక్, శంకర్, మల్లేష్, రాజు, శ్రీను, నర్సింహ తదితరులునా ్నరు.

## క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయి

**మునగాల, నవంబర్ 8 ప్రభాతవార్త**



ప్రతి ఒక్కరు క్రీడల్లో రాణించాలని, క్రీడలు శారీరక ధారుడ్యంతో పాటు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ పేర్కొన్నారు. మండల పరిధిలోని నర్సి ంహాపురం గ్రామంలో శ్రీ కోదండరామస్వామి తిరు కళ్యాణ మహోత్స వం సందర్భంగా యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రెండు తెలుగు రాష్ట్రాల స్థాయి గ్రామీణ కబడ్డీ పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేపటి తరానికి క్రీడలు ఎంతో దోహదపడతాయన్నారు. ప్రతి ఒక్కరు క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలన్నారు. క్రీడాకారులు, కళాకారులకు తన వంతు సహకారం ఉంటుందన్నారు. అనంతరం గ్రామంలో రూ. 6 లక్షల వ్యయంతో నిర్మించిన అంగన్‌వాడీ ప్రహారీ గోడను ప్రారంభించారు. అదే విధంగా ఎమ్మెల్యే నిధుల నుండి రూ. 4 లక్షల వ్యయంతో చేపట్టిన సిసి రోడ్డు నిర్మాణ పనులకు ఆయన శంఖుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి యలకా బిందు నరేందర్‌రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ కందిబండ సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షుడు తొగరు రమేష్, బుర్రా పుల్లారెడ్డి, కాటంరెడ్డి ప్రసాద్‌రెడ్డి, వేమూరి సత్యనారాయణ, ఎలకా వెంకటరెడ్డి, తుమ్మలపల్లి భాస్కర్, పిల్లుట్ల శ్రీను, ముత్తవరపు రమేష్, సర్పంచ్ నాగమణి సైదులు, గ్రామశాఖ అధ్యక్షుడు బొమ్మ చిన్న వెంకన్న, నాగిరెడ్డి, వీరు తదితరులు పాల్గొన్నారు.

## ఆంజనేయస్వామి దేవాలయానికి విరాళం

**నడిగూడెం, నవంబర్ 8 ప్రభాతవార్త**

స్థానిక శ్రీ వీరాంజనేయస్వామి దేవాలయానికి పలువురు దాతలు ముందుకు వచ్చి విరాళం ప్రకటించారు. మాచవరం జనార్ధన్ జ్ఞాపకార్థం భార్య అనసూర్యమ్మ, కుమారుడు సురేష్, భవాని దంపతులు రూ. 30 వేలు విలువ చేసే మైక్ సెట్‌ను అందజేసినట్లు ఆలయ అర్చకులు రాజశేఖరశర్మ తెలిపారు. వేణుగోపాలపురం గ్రామానికి చెందిన కొల్లు పుల్లయ్య చౌదరి పుష్పలత దంపతులు వెండి తీర్థం గిన్నెను అందజేశారు. అదే విధంగా మేకల వీరయ్య రూ. 8 వేలతో ఆలయానికి విద్యుత్ లైన్, బల్బులను ఏర్పాటు చేయించారు. ఈ సందర్భంగా దాతలను అభినందించారు. ఆలయ అభివృద్ధికి దాతలు ముందుకు రావాలని కోరారు.

## ఎన్నికలు నిర్వహించాలి

**నడిగూడెం, నవంబర్ 8 ప్రభాతవార్త** గొర్రెల కాపరుల సహకార సంఘాలకు ఎన్నికలను నిర్వహించాలని జిల్లా గొర్రెల కాపరుల సహకార సంఘం మాజీ డైరెక్టర్ రాజుల కృష్ణమూర్తి కోరారు. పదవీ కాలం పూర్తి అయి సంవత్సరం కావస్తున్నా ఎన్నికలు నిర్వహించలేదన్నారు. సంఘాల ఆధ్వర్యంలో చేపట్టాల్సిన పనులకు ఇబ్బంది కలుగుతున్న నేపథ్యంలో ఎన్నికలు నిర్వహించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అదే విధంగా రెండవ విడత గొర్రెల పంపిణీని చేపట్టాలన్నారు. గొర్రెల యూనిట్లు పొందేందుకు ముందుగా గొర్రెల కాపరుల సంఘం చెల్లించాల్సిన వాటా కింద పైకం బ్యాంకుల్లో డిపాజిట్ చేశారన్నారు. కొంత కాలంగా గొర్రెల యూనిట్‌లకై ఎదురు చూస ్తున్నందున అధికారులు స్పందించి వెంటనే రెండవ విడత గొర్రెల పంపిణీకి చర్యలు తీసుకోవాలన్నారు.

## అన్నదానం మహాదానం

**మునగాల, నవంబర్ 8 ప్రభాతవార్త**



అన్నదానం గొప్ప మహాదానమని, ప్రతి ఒక్కరు అన్నదానం చేసి పేదల ఆకలి తీర్చాలని ఇందిరా అనాథ వృద్ధాశ్రమ నిర్వాహకు రాలు నాగిరెడ్డి విజయమ్మ అన్నారు. మంగళవారం మండల కేంద్రానికి చెందిన సామాజిక కార్యకర్త, సీనియర్ జర్నలిస్టు గంధం సైదులు శ్రీదేవి దంపతుల కుమారుడైన గంధం అవినాష్ పుట్టిన రోజు సందర్భంగా ఆశ్రమంలో వృద్ధులకు పండ్లు, స్వీట్లు, పంపిణీ చేయడంతో పాటు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దిక్కులేని పేద అనాథలకు ప్రతి ఒక్కరు తోడ్పాటునందించాలన్నారు. తాము సంపాదించే దానిలో కొంత వరకైనా ఇలాంటి పేద అనాథలకు సహాయం చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆశ్రమానికి 100 కెజిల బియ్యాన్ని అందిస్తానని సైదులు శ్రీదేవి దంపతులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## చెరువు అలుగు ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

**మునగాల, నవంబర్ 8 ప్రభాతవార్త**



మండల కేంద్రంలోని చెరువు అలుగును అర్ధరాత్రి ధ్వంసం చేసిన దుండగులపై అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామ సర్పంచ్ చింతకాయల ఉపేందర్ డిమాండ్ చేశారు. మంగళవారం ధ్వంసం చేసిన అలుగు ప్రాంతాన్ని ఆయన స్థానిక రైతులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో సైతం గుర్తు తెలియని కొందరు దుండగులు చెరువు అలుగును ధ్వంసం చేశారని, ఈ విషయాన్ని సంబంధిత శాఖ అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదన్నారు. తక్షణమే అధికారులు చెరువు అలుగును ధ్వంసం చేసిన దుండగులపై చర్యలు తీసుకోవాలన్నారు. లేని పక్షంలో విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లనున్నట్లు తెలిపారు.

## తగ్గిన వరి దిగుబడి - నష్టపోయిన రైతన్న

**నడిగూడెం, నవంబర్ 8 ప్రభాతవార్త** వానాకాలంలో వరి సాగు చేయగా పంట దిగుబడి తగ్గడంతో రైతులు నష్టపోయారు. మండలంలోని ఆయా గ్రామాల్లో సాగర్ ఎడమ కాలువ కింద చెరువులు, బోర్ల కింద అదునులో వరి సాగు చేశారు. అధిక వర్షాలు, వాతావరణంలో మార్పు ఫలితంగా పంటలకు విపరీతంగా తెగుళ్ల సోకాయి. తెగుళ్ల నివారణకు వేల రూపాయలు వెచ్చించి మందులను పిచికారీ చేసినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. దీంతో పంట దిగుబడి తగ్గి రైతులు నష్టపోయారు. ఎకరానికి 40 బస్తాల వరకు ధాన్యం దిగుబడి వస్తుందని ఆశించిన రైతులకు నిరాశే ఎదురైంది. తెగుళ్ల కారణంగా కేవలం 30-35 బస్తాలు మాత్రమే దిగుబడి వచ్చిందని రైతులు పేర్కొంటున్నారు. పెట్టిన పెట్టుబడి కూడా పూడే పరిస్థితి లేకుండా పోయిందని వాపోతున్నారు. ధాన్యానికి మద్దతు ధర కల్పించి కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని కోరుతున్నారు. జరిగిన పంట నష్టాన్ని అంచనా వేసి పరిహారం చెల్లించాలంటున్నారు.

## టెటానస్, డిఫ్తీరియా టీకాలు వేసుకోవాలి

**అనంతగిరి, నవంబర్ 8 ప్రభాతవార్త**



దీర్ఘకాలిక రోగాల బారిన పడకుండా వ్యాధి నిరోధక శక్తి రావడం కోసం ప్రతి ఒక్కరూ టీకాలు వేయించుకోవాలని త్రిపురవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి లక్ష్మీప్రసన్న తెలిపారు. 5 - 10వ తరగతుల విద్యార్థులకు వైద్య ఆరోగ్యశాఖ పరిధిలో నూతనంగా అందిస్తున్న ధనుర్వాతం, గొంతువాపు టీకాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ నెల 19వ తేదీ వరకు అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల పరిధిలోని విద్యార్థులకు ఈ టీకాలు వేస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా మొదటగా త్రిపురవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మంగళవారం టీకాలు వేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఆరోగ్య శాఖ సిబ్బంది వెంకమ్మ, కళావతి, విజయ్‌కుమార్, శ్రీదేవి, పద్మావతి, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయంలో అన్నదానం

**కోదాడ రూరల్, నవంబర్ 8 ప్రభాతవార్త**

పట్టణంలోని వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో ఇటీవల ప్రతిష్టించిన అభయాంజనేయస్వామి ఆలయంలో మంగళవారం కావడంతో భకు ్తలు పెద్ద ఎత్తున పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. తెల్లవారుజాము నుండి స్వామి వారికి పంచామృతాభిషేకాలు, ఆకు పూజ, పుష్పాలంకరణ వంటి పూజా కార్యక్రమాలు ఆలయ అర్చకులు కన్నుల పండుగగా నిర్వహించారు. దాతల సహకారంతో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆలయ కమిటీ సభ్యులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు జూకూరి అంజయ్య, కార్యదర్శి కోట తిరుపతయ్య, అన్నదాన నిర్వాహకులు దేవరశెట్టి హనుమంతరావు, అన్నదాతలు గెల్లి చక్రధర్‌రావు రమాదేవి, సోమిశెట్టి మాలకొండయ్య, పద్మావతి, గోపతి గోపాలరావు, రాధిక, ఆలయ కమిటీ సభ్యులు కృష్ణమూర్తి, సత్యం, బ్యాటరీ చారి, వంశీకృష్ణ, అప్పారావు, వాసు, అన్నదాతలు పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా లక్ష దీపోత్సవ వేడుకలు

**కోదాడ రూరల్, నవంబర్ 8 ప్రభాతవార్త**

మున్సిపాలిటీ పరిధిలోని కొమరబండ గ్రామ శివారు వై జంక్షన్ వద్ద నిర్మాణంలో ఉన్న షిర్డి సాయిబాబా సేవాశ్రమంలో కార్తీక పౌర్ణమి వేడుకలు, షిర్డి సాయిబాబా ఆశ్రమ 6వ వార్షికోత్స వ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని బాబా వారికి 108 కిలోల పూలతో పూలాభిషేకం నిర్వహించారు. రాత్రి లక్ష దీపాలతో దీపోత్స వ కార్యక్రమాన్ని కన్నుల పండుగలా నిర్వహించారు. అశేష భక్త జన సమక్షంలో శ్రీ షిర్డి సాయిబా సేవా ఆశ్రమ వ్యవస్థాపకులు పొనుగుపాటి జానకిరామయ్య శేజ్ హారతితో పౌర్ణమి వేడుకలకు ముగింపు పలికారు. ఆలయం నిర్మాణంలో ఉందని భక్తులు ఆలయ నిర్మాణానికి విరాళాలు అందజేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. లక్ష దీపాల కాంతిలో కొమరబండ శివారులో ఉన్న ఆలయం వెలిగిపోయింది. భక్తులు ఆధ్యాత్మిక కార్యక్రమాల సంద్రంలో మునిగిపోయారు.

## రైతు సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం

**మునగాల, నవంబర్ 8 ప్రభాతవార్త**



రైతులందరు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని, రైతుల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని ఎమె ్మల్యే బొల్లం మల్లయ్యయాదవ్ పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని నేలమర్రి గ్రామంలో ఐకెపి ఆధ ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తాము పండించిన నాణ్యమైన ధాన్యాన్ని ఐకెపి కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి ప్రభుత్వ మద్దతు ధర పొందాలన్నారు. దళారుల మాటలు నమ్మి మోసపోవద్దన్నారు. రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి యలకా బిందు నరేందర్‌రెడ్డి, రైతు సమన్వయ సమితి కన్వీనర్ సుంకరి అజయ్‌కుమార్, సొసైటీ చైర్మన్లు తొగరు సీతారాములు, కందిబండ సత్యనారాయణ, టిఆర్ఎస్ నాయకులు నల్లపాటి శ్రీనివాస్, యుగంధర్‌రెడ్డి, ఎలకా వెంకట్‌రెడ్డి, సైదా, ప్రదీప్, నాగిరెడ్డి, వీరు, నర్రా వెంకట్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, లింగయ్య, కోటిరెడ్డి, లచ్చిరెడ్డి, ఎంపిటిసి రవి, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

## మంత్రి హరీష్‌రావును కలిసిన ఏడుదొడ్ల రవీందర్‌రెడ్డి

**నాంపల్లి, నవంబర్ 8 ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ, ఆర్ధికశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావును మండలానికి చెందిన టిఆర్ఎస్ సీనియర్ నాయకులు, రైతుబంధు సమితి మండల కన్వీనర్ ఏడుదొడ్ల రవీందర్‌రెడ్డి వారి నివాసంలో మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర ్భంగా మండలంలో నెలకొన్న మౌళిక సమస్యలను గురించి వివరించారు. పార్టీ బలోపేతానికి, ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వానికి తమ వంతు సహకారం అందజేసా ్తమని ఈ సందర్భంగా తెలిపారు. ఆయన వెంట మండల టిఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

## తెలంగాణ మోడల్ దేశానికి అవసరం: శాసన మండలి చైర్మన్ గుత్తా

**నల్లగొండ టౌన్, నవంబర్ 8 ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని, తెలంగాణ మోడల్ దేశానికి ప్రస్తుతం ఎంతో అవసరమని తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్‌పై దేశ ప్రజలకు నమ్మకం పెరిగిందని, అన్ని రంగాల్లో తెలంగాణ నెంబర్‌వన్ స్థానంలో ఉందన్నారు. ప్రజలపై బలవంతంగా రుద్దిన మునుగోడు ఎన్నికలతో కోమటిరెడ్డి సోదరులు రాజకీయంగా నష్టపోయారన్నారు. మునుగోడు ఉప ఎన్నికల్లో ముఖ్యమంత్రి కెసిఆర్, లౌకికవాదులు గెలిచారన్నారు. బిజెపి నిరంకుశ విధానాలను మునుగోడు ప్రజలు తిప్పి కొట్టారన్నారు. మతోనా ్మద, విచ్ఛిన్నకర శక్తులకు స్థానం లేదని మునుగోడు ఉప ఎన్నిక ఫలితంతో మరోసారి రుజువైందన్నారు. దేశానికి మార్గనిర్దేశనంలా రాజకీయాలు ఉండాలే తప్ప అవకాశవాద రాజకీయాలకు పాల ్పడకూడదన్నారు. మునుగోడు ఎన్నికల్లో బిజెపి ఇన్‌కం ట్యాక్స్ డిపార్టుమెంట్‌ను కూడా వాడారని ఇది అత్యంత దుర్మార్గ చర్య అన్నారు. ఇప్పటికే ఈడి, సిబిఐలు నవ్వులపాలయ్యాయని, ఇన్‌కం ట్యాక్స్ డిపార్టుమెంట్‌ను కూడా కేంద్ర ప్రభుత్వం దిగజార్చిందన్నారు. సామాన్య ప్రజలకు కేంద్ర ప్రభుత్వ పాలన శరాఘాతంగా మారిందని, సామాన్య, పేద, మధ్య తరగతి ప్రజలను దోచుకుంటున్న బిజెపికి తగిన బుద్ధి చెప్పారన్నారు.

## జిల్లా మహాసభలను జయప్రదం చేయాలి

**నల్లగొండ టౌన్, నవంబర్ 8 ప్రభాతవార్త**

ఈ నెల 13వ తేదీన కొండమల్లేపల్లి గ్రామంలో జరిగే ఎఐటియుసి జిల్లా 10వ మహాసభలను జయప్రదం చేయాలని ఎఐటియుసి జాతీయ కార్యవర్గ సభ్యులు ఉజ్జిని రత్నాకర్‌రావు పిలుపునిచ్చారు. మంగళవారం పట్టణంలో జరిగిన ఎఐటియుసి సివిల్ సప్లయ్ హమాలీ యూనియన్ జిల్లా సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ కార్మిక హక్కుల కోసం ఎఐటియుసి నిరంతరం పోరాడుతుందనన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక చట్టాలను మారుస్తూ పెట్టుబడిదారులకు కొమ్ముకాస్తుందని, దీనికి వ్యతిరేకంగా ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టేందుకు కార్మిక లోకం పోరాటాలకు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. నిత్యావసర సరుకుల ధరలు రోజు రోజుకు పెరుగుతున్నాయని, దాంతో కార్మికుల జీవితాలు దుర్భరంగా మారుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులకు రక్షణ చట్టాలు కల్పించి ఆదుకోవాల్సిన భాద్యత ప్రభుత్వాలపై ఉందన్నారు. నవంబర్ 13న కొండ మల్లేపల్లిలోని వివిఆర్ ఫంక్షన్ హాల్‌లో జరిగే పదవ మహాసభలకు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొ ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చాపల శ్రీను, కోశాధికారి పానెం వెంకటరావు, సివిల్ సప్లయ్ హమాలీ యూనియన్ జిల్లా కార్యదర్శి దొనకొండ వెంకటేశ్వర్లు, యాదయ్య, మహేష్, శ్రీను, గణేష్, అంజల్‌రావు, నాగరాజు, అశోక్, జానయ్య తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్య కార్మికులకు నిత్యావసరాలు అందజేత

**కోదాడ టౌన్, నవంబర్ 8 ప్రభాతవార్త**



సమాజంలో ప్రతి ఒక్కరు ఇతరుల పట్ల సేవాభావం కలిగి ఉండాలని మాజీ సర్పంచ్ పార సీతయ్య అన్నారు. మంగళవారం పట్టణంలోని వారి నివాసంలో పార సీతయ్య మిత్రమండలి ఆధ్వర్యంలో తన తల్లి పార సక్కుభాయమ్మ వర్ధంతి సందర్భంగా మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు కోడిగుడ్లు, నిత్యావసరాలు అందజేసి మాట్లాడారు. తన తల్లి చిన్ననాటి నుండి అందరితో కలిసి మెలిసి జీవించాలని, ఆపదలో ఉన్న వారికి సహాయ సహకారాలు అందించి ఇతరులకు ఆదర్శంగా జీవించాలని తనకు నేర్పించిందన్నారు. సృష్టిలో తల్లికి మించిన దైవం లేదన్నారు. తన తల్లి వర్ధంతి సందర్భంగా సేవా కార్యక్రమాలు చేపట్టడం తనకు ఎంతో సంతృప్తినిస్తుందన్నారు. ప్రతి ఒక్కరు ఇతరుల పట్ల సేవాభావం కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పార సీతయ్య, సత్యవతి, సత్యనారాయణ, గార్లపాటి వీరారెడ్డి, మాలోతు సైదానాయక్, చింతలపాటి శేఖర్, బాల్‌రెడ్డి, సన్నీరు మురళి, యాకూబ్, తోట శ్రీను, గంధం యాదగిరి, కొవ్వూరి వెంకట్రావ్‌నాయుడు, పోలిశెట్టి బ్రహ్మం, ఆవుల గోపి, బండ్ల దాసు, ఒరుగంటి కొండయ్య చౌదరి, చిలుకూరు సాయి, మామిడి పవన్ తదితరులు పాల్గొన్నారు.

## శాస్త్రోక్తంగా రాహు, కేతువులకు అర్చనలు

**మేళ్ళచెరువు నవంబర్ 08 ప్రభాతవార్త**



స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామి వారి ఆలయంలో మంగళవారం చంద్ర గ్రహణం సందర్భంగా రాహు, కేతువులకు, నవ గ్రహాలకు శాస్త్రోక్తంగా విశేష అర్చనలు, పూజలు, దానాలు పలు కార్యక్రమాలను నిర్వహించారు. ఆలయ సంప్రోక్షణ పూర్తి చేసిన తర్వాత ఆకాశ దీపోత్స వ కార్యక్రమాలు, దీప ప్రార్ధనలు, గుడిసేవలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో గుజ్జుల కొండారెడ్డి, కొంకపాక వెంకటేశ్వరశర్మ, శివ విష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, నర్సి ంహారెడ్డి, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## విద్యార్థులను కొరియర్లుగా వాడుకోవడం నేరం

**హుజూర్‌నగర్‌టౌన్ నవంబర్ 08 ప్రభాతవార్త** నేరస్తులు, అసాంఘిక శక్తులు తమ నేర సామ్రాజ్యాన్ని విస్తరించుకోవడానికి ఇటీవల కాలంలో విద్యార్థులను కొరియర్లుగా వాడుకోవడం పరిపాటిగా మారిందని సీనియర్ సివిల్ జడ్జి జిట్టా శ్యామ్‌కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. అభం, శుభం తెలియని అమాయకులైన బాల, బాలికలను తాము చేసే నేరాలకు వారధులుగా వాడుకోవడం చట్ట ప్రకారం కఠిన శిక్షార్హమైందని ఆయన చెపా ్పరు. తాము చేసే నేరాలను అరికట్టడానికి పోలీసులు ప్రయత్నిస్తున్న తరుణంలో వారిని తప్పుదోవ పట్టించి తద్వారా గండం గట్టెక్కి తమ పని తాము చక్కపెట్టుకోవడానికి అన్నెం, పుణ్యం ఎరుగని అమాయక బాల, బాలికలను తమకు సహాయకులుగా వాడుకోవడం అత్యంత నేరమన్నారు. ఆజాదీకా అమృత్ మహోత్సవ్ సందర్భంగా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి స్థానిక మైనార్టీ గురుకుల కళాశాలలో జరిగిన న్యాయ విజ్ఞాన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై బాలికలను ఉద్దేశించి మాట్లాడారు. గంజాయి వాడటం, రవాణా చేయడం, అమ్మడం చట్ట ప్రకారం నేరమని, అటి ్ట గంజాయినిరవాణా చేసే నేపథ్యంలో పోలీసుల కంట పడకుండా, వారికి అనుమానం కలగకుండా చిన్నారి బాల, బాలికలను, విద్యార్థిని, విదా ్యర్థులను కొరియర్లుగా ఏర్పాటు చేసుకొని గంజాయి రవాణా చేస్తున ్నట్లుగా నిఘా వర్గాలు గుర్తించాయని, అటువంటి అసాంఘిక శక్తుల బారిన పడకుండా బాల, బాలికలను అప్రమత్తం చేయడానికి తమ సంస్థ ఆధ్వర్యంలో పాఠశాలల్లో, కళాశాలల్లో ఇటువంటి కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అప్రమత్తంగా ఉండి కొత్తవారు ఎవరైనా బాల, బాలికలతో పరిచయాలు పెంచుకోవడానికి గానీ, చనువుగా మెలగడం కానీ చేస్తూ ఉంటే పోలీస్ వారికి తగిన సమాచారం ఇచ్చి బాల, బాలికలను కట్టడి చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు కాల్వ శ్రీనివాసరావు, చల్లా కృష్ణయ్య, కుక్కడపు సైదులు, ఎం.ఎస్.రాఘవరావు, మీసాల అంజయ్య, పచ్చిపాల గురుమూర్తి తదితరులు వివిధ చట్టాల గురించి విద్యార్థినీ, విదా ్యర్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్య ్రక్రమంలో ప్రిన్సిపాల్ రహనాబేగం, సువర్ణ, హస్మ, న్యాయశాఖ సిబ్బందిశ్యామ్‌కుమార్, సలీం, పారాలీగల్ వాలంటీర్స్ కాసి, సాయమ్మ, అమల, లత తదితరులునా ్నరు.

## గంజాయి వినియోగంపై నిఘా పెంచాలి

**నేరేడుచర్లటౌన్ నవంబర్ 08 ప్రభాతవార్త**



నేరేడుచర్ల మున్సి పాల్టీ పరిధిలో గంజాయి వినియోగంపై నిఘా పెంచాలని మంగళవారం నేరేడుచర్ల ఎస్ఐ నవీన్‌కుమార్‌కు పలువురు సామాజిక కార్యకర్తలు వినతిపత్రాన్ని అందజేశారు. గత కొన్ని సంవత్సరాలుగా హుజూర్‌నగర్ నియోజకవర్గంలో గంజాయి విక్రయ ముఠాలు చాలా సార్లు పట్టుబడ్డాయని, దాని ఆనవాళ్లు నేరేడుచర్లలో కూడా కనిపిస్తునా ్నరని, యువత గంజాయికి బానిసై తమ అమూల్యమైన జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారని, అంతేగాకుండా వివిధ రకాల నేరాలకు గంజాయి సేవించడం దోహదపడుతుందని వెంటనే నిఘా పెంచి గంజాయిరహిత నేరేడుచర్లగా మార్చేందుకు తగు చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో కోరారు. ఈ కార్య ్రక్రమంలో సామాజిక కార్యకర్తలు సుంకర క్రాంతికుమార్, కొప్పు రామకృష్ణగౌడ్, జింకల భాస్కర్, యారవ సురేష్, కాసాని నాగరాజు, జంపాల శ్రవణ్, శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## పరామర్శించిన వైస్ చైర్మన్ శ్రీలతారెడ్డి

**నేరేడుచర్లటౌన్ నవంబర్ 08 ప్రభాతవార్త**



నేరేడుచర్ల మున్సిపాల్టీ పరిధిలోని మెట్టు ఇందిరమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఆమె కుమారులైన మె ట్టు వేణుగోపాల్‌రెడ్డి, మెట్టు శ్రీనివాసరెడ్డి, మెట్టు మధుసూదన్‌రెడ్డిలను నేరేడుచర్ల టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షురాలు, మున్సి పల్ వైస్ చైర్‌పర్సన్ చల్లా శ్రీలతారెడ్డి పరామర్శించి టిఆర్ఎస్ పార్టీ తరపున ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో ఇంజమూరి రాములు, గంట సైదులు, పోకబత్తిని రాజేష్, ఇంజమూరి రాజేష్, ఇంజమూరి శ్రీను, కొమ్రరాజు వెంకట్, పోకబత్తిని శేఖర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## పంట పొలాలలో విద్యుత్ తీగలపై సిబ్బందికి తెలపండి

**నేరేడుచర్లటౌన్ నవంబర్ 08 ప్రభాతవార్త**

ఆయకట్టులో వరి కోత సీజన్ మొదలైనందున పంట పొలాల్లో విద్యుత్ లైన్లు కిందికి ఉన్నట్లయితే వరి కోత మిషన్లకు తగిలే అవకాశం ఉన్నందున విద్యుత్ సిబ్బందికి తెలియపరిచి ప్రమాదాలు జరగకుండా నివారించుకోవాలని ట్రాన్స్‌కో ఏఈ శ్రీనివాస్ మంగళవారం తెలిపారు.

## నేడు ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**నేరేడుచర్లటౌన్ నవంబర్ 08 ప్రభాతవార్త** నేరేడుచర్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఈనెల 9న ఉదయం 10.30 గంటలకు స్థానికవ్యవసాయ మార్కెట్ యార్డులో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని హుజూర్‌నగర్ శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి ప్రారంభిస్తారని డిసిసిబి డైరెక్టర్ దొండపాటి అపి ్పరెడ్డి మంగళవారం తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఉపాధిహామీపై సామాజిక తనిఖీ

**నేరేడుచర్లరూరల్ నవంబర్ 08 ప్రభాతవార్త**



మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పనులపై నేరేడుచర్ల మండలం ఫత్తేపురం గ్రామ పంచాయితీలో సామాజిక తనిఖీ కార్యక్రమాన్ని మంగళవారం సర్పంచ్ మచ్చ పాపులు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో జరిగిన పనులపై సామాజిక తనిఖీ నిర్వహించారు. 1.10.2019 నుండి 31.3.2022 జరిగిన ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏపివో శేఖర్, ఎస్ఆర్‌సిలు రవి, వెంకన్న, పిఏలు సతీష్‌రెడ్డి, వేణుగోపాల్, కార్యదర్శి సందీప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రూ.50 వేల విరాళం అందజేసిన కిషన్‌నాయక్

**చింతపల్లి నవంబర్ 08 ప్రభాతవార్త**



పిసిసి కమిటి సభ్యులు, అఖిల భారత జాతీయ కాంగ్రెస్ ఆదివాసీ కోఆర్డి నేటర్ నేనావత్ కిషన్‌నాయక్ దేవరకొండ నియోజకవర్గంలోని నేరడుగు మండలం చర్ల తండా గ్రామంలో ఏరా ్పటు చేస్తున్న శ్రీఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట నిర్మాణ కార్యక్రమానికి నేనావత్ ప్రవళిక కిషన్‌నాయక్ దేవాలయ కమిటి సభ్యులను కలుసుకొని వారినిహైద్రాబాద్‌లోని మన్నెగూడలో వారి ఇంటి వద్ద విగ్రహ ప్రతిష్ట నిర్మాణానికి రూ.50 వేల విరాళం అందజేశారు. ఈ సందర్భంగా ప్రతి వారు దైవచింతన కలిగి ఉండాలని, భగవంతుడు తనకు కల్పించిన అదృష్టమని, అదే వి ధంగా నిరుపేద విదా ్యర్థులకు, ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు నేనావత్ కిషన్‌నాయక్ ఆర్థిక సహాయం అందించడం చెప్పుకోదగ్గ విషయమన్నారు. దేవరకొండ ప్రాంత సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు చేపడుతూ అందరి మన్ననలు పొందుతునా ్నరన్నారు. ఈ కార్య ్రక్రమంలో గిరి స్వామి, మల్లేష్, గురుస్వామి, శ్రీకాంత్, రమేష్, కుమార్, రవి, గణేష్, పవన్, రాము, సురేష్, మోహన్ తదితరులున్నారు.

# రాష్ట్ర కార్యదర్శిగా కల్లూరి మల్లేశం

**భువనగిరి, నవంబర్ 08 ప్రభాతవార్త :** ట్రాన్స్‌పోర్ట్ యూనియన్ ఏఐఆర్‌టిడబ్ల్యూఎస్ రాష్ట్ర కార్యదర్శిగా కల్లూరి మల్లేశంను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. నవంబర్ 7న ఖమ్మంలో జరిగిన రాష్ట్ర మహాసభలు యాదాద్రి భువనగిరి జిల్లా నుండి రాష్ట్ర కార్యదర్శిగా కల్లూరి మల్లేశం, రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎండి.పాష, రాష్ట్ర కమిటి సభ్యులుగా నానెంచర్ల రమేష్, గుండాల బిక్షం, గ్యార సురేష్‌లను ఎన్నుకోవడం జరిగిందని, రాష్ట్ర వ్యాప్తంగా 55 మందితో రాష్ట్ర కమిటి, 23 మందితో రాష్ట్ర బేరర్స్‌ను ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన మోటర్ వాహన చట్టం రద్దు చేయాలని యాదగిరిగుట్ట పైకి ఆటోలను అనుమతించాలని, లేకుంటే ఆటో కార్మికులకు ప్రత్యామ్నాయంగా ఉపాధి చూపించాలని, కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్‌లను రద్దు చేసి ఆర్టిసిని రక్షించాలన్నారు.

# కరెన్సీ నోట్లపై అంబేద్కర్ ఫోటో ముద్రించాలి



**భువనగిరి టౌన్, నవంబర్ 08 ప్రభాతవార్త :** కరెన్సీ నోట్లపై అంబేద్కర్ ఫోటోను ముద్రించే వరకు ఉద్యమం కొనసాగిస్తామని మున్సిపల్ కౌన్సిలర్ ఈరపాక నర్సింహ పేర్కొన్నారు. మంగళవారం అంబేద్కర్ విగ్రహానికి 99వ జ్ఞానమాలను సమర్పించిన అనంతరం ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత ప్రపంచ మేధావి అయిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఫోటోను కరెన్సీ నోట్లపై ముద్రించకపోవడం నరేంద్రమోడి ప్రభుత్వ నిరంకుశానికి నిదర్శనమన్నారు. కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో బిల్లు పెట్టి నోట్లపై అంబేద్కర్ ఫోటో ముద్రించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఫోటో సాధన సమితి జిల్లా చైర్మన్ కొడారి వెంకటేష్, జిల్లా అధ్యక్షులు బట్టు రాంచంద్రయ్య, కంచనపల్లి నర్సింగ్‌రావు, మున్సిపల్ కౌన్సిలర్ కైరంకొండ వెంకటేష్, సాధన సమితి జిల్లా నాయకులు భానోతు బాస్కర్ నాయక్, రావుల రాజు, బండారు శివ శంకర్, ధరణికోట నర్సింహ, జాగిల్లపురం అయిలయ్య, ఇంజ పద్మ, కానుగంటి శ్రీశైలం, మాటూరి బాలేశ్వర్, షేక్ హమీద్‌పాషా, వడిచర్ల కృష్ణ యాదవ్, బబ్లూ, కోళ్ల గంగాధర్, దండు పద్మారావు, దండు యాదగిరి, సురుపంగ శివలింగం, కర్తాల శ్రీనివాస్, కొత్త లలిత, మచ్చ ఉపెందర్, బొడ్డు కృష్ణ, బట్టు సందీప్, ఈర్లపల్లి వెంకటేశ్, బూడిద జానీ తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



**భువనగిరి, నవంబర్ 08 ప్రభాతవార్త :** మండలంలోని బస్వాపురం గ్రామానికి చెందిన టిఆర్ఎస్ పార్టీ కార్యకర్త పూస బాలయ్య తండ్రి పూస నర్సింహ గత నాలుగు రోజుల క్రితం అనారోగ్యంతో మృతిచెందగా పైళ్ళ ఫౌండేషన్ ఆద్వర్యంలో రూ.10 వేలను ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు జనగాం పాండు, ఎంపిపి నరాల నిర్మల వెంకటస్వామి, గ్రామ సర్పంచ్ కస్తూరి మంజుల శ్రీశైలం ఆద్వర్యంలో మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజి ఎంపిపి కేశవపట్నం రమేష్, గ్రామశాఖ అధ్యక్షులు ఉడుత రామచంద్రయ్య, నాయకులు కస్తూరి పాండు, ఎనబోయిన సత్యనారాయణ, రాసాల శ్రీశైలం, ఎనబోయిన అంజనేయులు, కొండమడుగు వెంకటేశం, మర్రి వెంకటేశం, రాసాల బాలమల్లయ్య, మచ్చ వెంకటనర్సు, మచ్చ వెంకటేశం, అన్నంపట్ల మొగులయ్య, ఎన్నబోయిన విజయ్‌కుమార్, తుప్పల నర్సింహ, బోళ్ల వెంకటేశం, పూస ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

# వెయ్యి కోట్లు కేటాయించాలి



**భువనగిరి టౌన్, నవంబర్ 08 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ముదిరాజ్ కార్పోరేషన్ ఏర్పాటు కొరకు వెయ్యి కోట్లు కేటాయించాలని ముదిరాజ్ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సాదు విజయ్‌కుమార్ పేర్కొన్నారు. మంగళవారం రహదారి బంగ్లాలో నిర్వహించిన ముదిరాజ్ సంఘం నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బ్రోచర్‌ను విడుదల చేశారు. ఆయన మాట్లాడుతూ ఉపాధి కల్పనలో అన్యాయ నివారణ కోసం ముదిరాజులను, బిసి డి నుండి బిసి ఏలోకి మార్చాలని తెలంగాణ మత్స్య శాఖకు రూ.3 కోట్లు కేటాయించి వివిద పథకాల రూపంలో మత్స్యకార కుటుంబాలను ఆదుకోవాలన్నారు. అన్ని జిల్లాల్లో మత్స్యశాఖ సొసైటీల ఎన్నికలు పూర్తి చేయాలని, మత్స్య సంపద మేజర్ రిజర్వాయర్‌లలో బారీ ఎత్తున చేపల పెంపకాన్ని చేపట్టి వచ్చే ఆదాయాన్ని మత్స్యకారులకు పంచాలన్నారు. నవంబర్ 21న తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని తీర్మాణించారు. ఈ కార్యక్రమంలో మాజి మున్సిపల్ చైర్మన్ పెంట నర్సింహ, తెలంగాణ బీసి సంఘం రాష్ట్ర బాధ్యులు మాటూరి అశోక్, మాజి కౌన్సిలర్లు కుక్కదూగ సోమయ్య, ఎన్నబోయిన జహంగీర్, అంకర్ల సంజీవ, కూర శ్రీనివాస్, బోయిని బాలయ్య, మాటూరి రాజు తదితరులు పాల్గొన్నారు.

# భారత్ జోడో యాత్రలో ఎండి.మజార్

**భువనగిరి, నవంబర్ 08 ప్రభాతవార్త :**



కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన భారత్ జోడో యాత్ర తెలంగాణ రాష్ట్రంలో విచ్చేసిన సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఎండి.మజార్ రాహుల్ గాంధిని కలిసి జోడో యాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. డిసిసి అధ్యక్షులు కుంభం అనీల్‌కుమార్ రెడ్డి ఆద్వర్యంలో జోడో యాత్రలో పాల్గొనగా ఆయన మాట్లాడుతూ యువజన మరియు కాంగ్రెస్ నాయకులు అనుబంద సంఘ నాయకులు కష్టపడి పనిచేసి రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి తేవడానికి కృషి చేయాలన్నారు.

# భువనగిరిలో రోకలి నిలబెట్టుట

**భువనగిరి, నవంబర్ 08 ప్రభాతవార్త :**



కార్తీక పౌర్ణమి రోజున చంద్రగ్రహణం సందర్భంగా మంగళవారం భువనగిరిలో ఓ ఇంట్లో రోకలిని నిలబెట్టే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డు ప్రజలు పెద్దఎత్తున కార్యక్రమాన్ని తిలకించారు. ఈ కార్యక్రమంలో సరోజా, రమాదేవి, గాయత్రి తదితరులు పాల్గొన్నారు.

# ఆటో కార్మికులకు పార్కింగ్ స్థలం కేటాయించాలి

**భువనగిరి, నవంబర్ 08 ప్రభాతవార్త :** యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో ఆటోలు నిలుపుటకు ప్రభుత్వం పార్కింగ్ స్థలం వెంటనే కేటాయించాలని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి.ఇమ్రాన్ పేర్కొన్నారు. మంగళవారం భువనగిరి పట్టణం మరియు తొక్కాపురం రూట్ ఆటో కార్మికుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసంఘటిత రంగ కార్మికులైన ఆటో కార్మికుల కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, పాలక ప్రభుత్వాల విదానాల వల్ల కార్మికుల బతుకులు దయనీయ స్థితిలో కొనసాగుతున్నాయని, ఆటో కార్మికుల బతుకులు మరింత దిగజారాయని, ఆకాశానంటిన ఇందన, నిత్యవసర వస్తువుల ధరలు ఆటో ఫైనాన్సర్ల వేధింపులతో చావలేక, బ్రతకలేక కాలం వెళ్లదీస్తున్నారన్నారు. ఈ నెల 27,28,29 తేదీల్లో యాదగిరిగుట్టలో ఏఐటియుసి తెలంగాణ రాష్ట్ర మూడవ మహాసభలు జరుగుతున్నాయని, మొదటి రోజు 27న 10వేల మంది కార్మికులతో బారీ బహిరంగ సభ నిర్వహించబడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షులు గనబోయిన వెంకటేష్ రాణ, ఏఐటియుసి జిల్లా కార్యవర్గ సభ్యులు సామల శోభన్‌బాబు, నాయకులు ఆదిమూలం బాబు, ముంత నరేష్, ఎండి.చాంద్, లక్ష్మీనర్సయ్య, శంకర్, ఆనంద్, లాల, అజయ్, చంద్రయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# నూతన అధ్యక్షున్ని కలిసిన నాయకులు



**భువనగిరి, నవంబర్ 08 ప్రభాతవార్త :** ఇటీవల తెలంగాణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నికైన కాసాని దానేశ్వర్ ముదిరాజ్‌ను ఆయన నివాసంలో కలిసి యాదగిరిగుట్ట లక్ష్మీనర్సింహస్వామి తీర్థ ప్రసాదాలు అందించి భువనగిరి నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి మన్నె సంజీవరావు, పార్లమెంట్ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి రేగు బీరప్ప, టిడిపి భువనగిరి మండల పార్టీ అధ్యక్షులు ఎర్రబోయిన రమేష్ యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి ఎనబోయిన కనకరాజు, వలిగొండ మండల పార్టీ అధ్యక్షులు కల్లూరి నవీన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కెటిఆర్‌ను కలిసిన కంకల మహేష్



**భువనగిరి, నవంబర్ 08 ప్రభాతవార్త :** ప్రగతిభవన్‌లో తెలంగాణ ఐటి మరియు పుపాలక సంఘం మంత్రి కల్వకుంట్ల తారాక రామారావును మంగళవారం టిఆర్ఎస్‌వి మండల అధ్యక్షులు కంకల మహేష్ కురుమ కలిశారు. ఈ సందర్భంగా మండలంలో వివిద సమస్యలపై విన్నవించారు.

# ఘనంగా రేవంత్ జన్మదిన వేడుకలు

**భువనగిరి, నవంబర్ 08 ప్రభాతవార్త :**



కాంగ్రెస్ పార్టీ రధసారధి పిసిసి అధ్యక్షులు, ఎంపి ఎనముల రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలను మంగళవారం రేవంత్ అభిమాన సంఘం అధ్యక్షులు నజీర్ ఆద్వర్యంలో పట్టణంలోని ఆర్బినగర్ నజీర్ స్వగృహంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా ములుగు ఎమ్మెల్యే సీతక్క హాజరై కేక్ కట్‌చేసి జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర భంగా ఆమె మాట్లాడుతూ నాలుగున్నర ప్రజల గొంతుకగా ప్రజా సమస్యలపై నిరంతరం ప్రభుత్వాన్ని నిలదీస్తూ ప్రజా నాయకుడిగా రాజకీయ జీవితం గడుపుతున్న రేవంత్‌రెడ్డి నిండు నూరేళ్లు జీవించాలన్నారు. సోనియా గాంధి ఇచ్చిన తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజల ఆకాంక్షను నెరవేర్చకపోగా మిగులు బడ్జెట్‌గా ఉన్న రాష్ట్రాన్ని అప్పుమయంగా చేసి తాకట్టు పెడుతున్నారని మండిపడ్డారు. తెలంగాణ ఆశలు, ఆకాంక్షలు రేవంత్‌రెడ్డి సారధ్యంలో ముందుకు నడుస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి సైనికుల వలే పనిచేస్తున్నారన్నారు. ఈ సందర్భంగా బారీ కేక్ కట్‌చేసి మిటాయిలు పంపిణి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి మైనార్టీ విభాగం ప్రధాన కార్యదర్శి రఫియుద్దిన్ గోరి, మాదాసు గోవర్దన్, మహ్మద్ వాజిద్, గుర్రం శ్రీను, కాకునూరి మహేందర్, సిహెచ్ విశాల్, ఎలిమినేటి కుమార్, మహ్మద్ చాన్, వసీం, సలీం, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# డ్రైనేజి సమస్యను సత్వరమే పరిష్కరిస్తాం



**భువనగిరి, నవంబర్ 08 ప్రభాతవార్త :** పట్టణంలోని హౌజింగ్‌బోర్డు పలు వీదుల్లో మున్సిపల్ చైర్మన్ ఎన్నబోయిన అంజనేయులు, కాంగ్రెస్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ పోత్నక్ ప్రమోద్‌కుమార్‌ను కలిసి పలు వీధుల్లో పర్యటించి హౌజింగ్‌బోర్డు ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న అండర్‌గ్రౌండ్ డ్రైనేజి సమస్యను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హౌజింగ్‌బోర్డు ప్రాంత ప్రజల యొక్క అండర్‌గ్రౌండ్ డ్రైనేజి సమస్యను పరిష్కరించే విధంగా బాధ్యత తీసుకుంటామని, సమస్య పరిష్కారం కోసం అధిష్టానం దృష్టికి తీసుకువెళ్లి, ఉన్నతాధికారులతో చర్చించి ప్రజల శ్రేయస్సు కోసం పాటుపడతామని హామి ఇచ్చారు. అలాగే డ్రైనేజి సమస్యను వివరిస్తూ బెడ్‌రూంలు, మరియు కిచన్‌లలో డ్రైనేజి నీరు చేరుతుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎంపి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్‌రెడ్డి సహకారంతో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక నిధుల ద్వారా సమస్యలను పరిష్కరిస్తామని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎండి.అమానత్, శేఖర్, వంశి, సాయి తదితరులు పాల్గొన్నారు.

# గ్రహ సమయంలో ఎలాంటి దుశ్పరినామాలు ఉండవు

**భువనగిరి టౌన్, నవంబర్ 08 ప్రభాతవార్త :** గ్రహణాలు ఏర్పడడం సహజ ప్రక్రియ అని వాటి ద్వారా ఎలాంటి చెడు ప్రభావాలు ఉండవని పారా లీగల్ వాలెంటర్ కొడారి వెంకటేష్, సామాజిక ఉద్యమ నాయకుడు బట్టు రాంచంద్రయ్య పేర్కొన్నారు. మంగళవారం భువనగిరి జిల్లా కేంద్రంలోని జగ్జీవన్‌రాం విగ్రహం వద్ద మండల న్యాయ సేవా సమితి ఆద్వర్యంలో చట్టాలపై అవగాహన కల్పించారు. అనంతరం ప్రజా సంఘాల నాయకులు ప్రజలతో కలిసి సంపూర్ణ చంద్రగ్రహణం ఏర్పడిన సందర్భంగా అరటిపండ్లు తిని ప్రజలను చైతన్యపరిచారు. సూర్య, చంద్రగహణాలు ఏర్పడిన సందర్భంలో ఎలాంటి ఆహార పధార్థాలు తినకూడదని, గర్భిణి స్త్రీలు ఎలాంటి పాణియాలు, ఆహారాలు తీసుకోరాధని చెప్పడం శాస్త్రియత లేదన్నారు. సూర్యునికి, చంద్రునికి మధ్య భూమి రావడంతో భూమి నీడ చంద్రుని పడి చంద్రుడు పాక్షికంగా కాని, పూర్తిగా గాని కనిపించకపోవడం చంద్రగ్రహం ఏర్పడుతుందన్నారు. మూడ నమ్మకాల బారినపడి అభివృద్ధికి ఆటంకంగా మారుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పారాలీగల్ వాలెంటర్ కానుగంటి శ్రీశైలం, షేక్ అమీద్‌పాష్, ఎండి.ఇంతియాజ్, ఎండి.సలావుద్దిన్, మజీద్ కమిటి చైర్మన్ షెక్ మీరా అహ్మద్, ఈర్లపల్లి వెంకటేశం, బానోతు బాస్కర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలు

**మోటకొండూర్, నవంబర్ 08 ప్రభాతవార్త :**



మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి సిరబోయిన మల్లేశ్ యాదవ్ ఆద్వర్యంలో టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకల సందర్భంగా కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాస్కరుని రఘునాధరాజు, గడ్డం వెంకటేశ్, రేగు చంద్రశేఖర్, కొల్లూరి బిక్షపతి, వెంకట్ మల్లేశ్ యాదవ్, జంపాల నాగచందర్, మదు, శివకుమార్, గణేష్, మహేష్, పవన్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అగ్రవర్ణాలకు రిజర్వేషన్‌లు కల్పించడం అమానుషం



**మోత్కూర్, నవంబర్ 08 ప్రభాతవార్త :** అగ్రవర్ణ పేదలకు రిజర్వేషన్‌లు కల్పించడం రాజ్యాంగబద్ధమే అని సుప్రీం కోర్టు తీర్పునివ్వడం పట్ల బీసి రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. మంగళవారం మోత్కూర్ ఆయన విలేకర్లతో మాట్లాడుతూ అగ్రవర్ణ పేదలకు తాము వ్యతిరేకంగా కాదని, ఆగ్రవర్ణాల పేదల లెక్కలు తేల్చకుండా 10 శాతం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్‌లు సుప్రీం కోర్టు ఎలా సమర్థిస్తుందన్నారు. అనగారిణ వర్గాల సామాజిక సమానత్వం సాధించడానికి రిజర్వేషన్‌లు ఉన్నాయని, రిజర్వేషన్‌లు మార్చే ప్రక్రియ సుప్రీం కోర్టు ద్వారా జరగడం అత్యంత భాదాకరమన్నారు. ఈ సమావేశంలో పట్టణ అధ్యక్షులు నిలిగొండ మత్స్యగిరి, జింకల కృష్ణ, పోతరబోయిన నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

# మహాసభకు హాజరైన భవన నిర్మాణ కార్మికులు

**బొమ్మలరామారం, నవంబర్ 08 ప్రభాతవార్త :**



మహబూబబాద్‌లో జరిగే భవన నిర్మాణ కార్మిక సంఘాల మహాసభకు మండలానికి చెందిన భవన నిర్మాణ కమిటి అధ్యక్షులు కన్యాల సత్యనారాయణ ఆద్వర్యంలో సభకు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల సమస్యలపై పోరాడుతామని వారన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి దండు అమరేందర్, మండల కోశాధికారి జూపల్లి బాబు, ఉపాధ్యక్షులు టి.కృష్ణ, శ్రీను, లక్ష్మినారాయణ, మహేందర్, సిహెచ్ నవీన్, మహేష్, రాజు, నవీన్, భాను, సిహెచ్ శ్రీనులు పాల్గొన్నారు.

# రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలు



**ఆత్మకూర్(ఎం), నవంబర్ 08 ప్రభాతవార్త :** టిపిసిసి అధ్యక్షులు ఏ.రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యుఐ ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ కార్యాలయంలో కేక్ కట్ చేసి విద్యార్థులకు పండ్లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి, ఎంపిపి తండ మంగమ్మ శ్రీశైలం, జెడ్పిటిసి కె.నరేందర్ గుప్త, పిఏసిఎస్ చైర్మన్ జిల్లా శేఖర్‌రెడ్డి, సర్పంచ్ జన్నాయికొడె నగేష్, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యుఐ నాయకులు పాల్గొన్నారు.

# బూడిద బిక్షమయ్యకు పితృవియోగం

**ఆత్మకూర్(ఎం), నవంబర్ 08 ప్రభాతవార్త :** ఆలేరు మాజి శాసన సభ్యులు, టిఆర్ఎస్ నాయకులు బూడిద బిక్షమయ్య గౌడ్, తండ్రి బూడిద సోమయ్య గౌడ్ మంగళవారం మండలంలోని పారుపల్లి గ్రామంలో మృతిచెందారు. ఆయనకు స్వల్ప అస్వస్థతకు గురై మృతిచెందినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. సోమయ్య మృతికి నాయకులు, కార్యకర్తలు సంతాపం తెలిపారు.

# దాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**ఆత్మకూర్(ఎం), నవంబర్ 08 ప్రభాతవార్త :** మండలంలోని కొరటికల్, పల్లెపహడ్, పారుపల్లి గ్రామాల్లో పిఏసిఎస్ ఆద్వర్యంలో నిర్వహించే దాన్యం కొనుగోలు కేంద్రాలను ఎంపిపి తండ మంగమ్మ శ్రీశైలం మంగళవారం ప్రారంభించారు. ఈ కార యక్రమంలో జెడ్పిటిసి కె.నరేందర్ గుప్త, పిఏసిఎస్ చైర్మన్ జిల్లాల శేఖర్‌రెడ్డి, సర్పంచ్‌లు కోల సత్తయ్య, సుబ్బారు వెంకటే శం, లగ్గాని, రమేష్, ఎంపిటిసి హంసమ్మ, గందమల్ల జహంగీర్, నోముల వెంకట్‌రెడ్డి, వెంకటయ్య, సీఈఓ యాస కిరణ్‌రెడ్డి ఉన్నారు.

# తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కృషిః ముడ్వా అరుణ్‌కుమార్



**హాలియా, ప్రభాతవార్త. నవంబర్ 8ః** తెలంగాణ తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం తీసుకురావడానికి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు కృషి చేస్తున్నారని సాగర్ నియోజకవర్గంలో కూడా పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నామని టీడీపీ నాగార్జునసాగర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ముడ్వా అరుణ్‌కుమార్ అన్నారు. తెలంగాణ బలమైన శక్తిగా ఎదిగెందుకు గాను నూతన అధ్యక్షులుగా కాసాని జ్ఞానేశ్వర్‌ని నియమించారని నవంబర్ 10వ తేదీన రాష్ట్ర అధ్యక్షులుగా వారు ప్రమాణస్వీకారం చేయనున్నారని తెలుగు దేశం పార్టీ బడుగు బలహీన వర్గాల కోసం పుట్టిన పార్టీ అని బలహీన వర్గానికి చెందిన జ్ఞానేశ్వర్ అధ్యక్షులుగా నియమించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా తెలుగు రైతు సంఘం అధ్యక్షులు ఉడుతూరి నర్సింహారెడ్డి, మండల అధ్యక్ష, కార్యదర్శులు దాసరి సైదులు, మంద తిరుపతయ్య, కొట్టే శ్రీను, సైదులు, సాగర్ , నారాయణ, శ్రీను, కూరాకుల శ్రీనివాస్, సాయి, కోటేష్, నాగవర్ధన్‌రావు, కంచెర్ల వెంకన్న, సత్యనారాయణ, వేముల రామస్వామి, ముజ్జా రవి తదితరులు పాల్గొన్నారు.

# పేరూరు శివాలయం అభివృద్ధికి విరాళం అందజేత

**హాలియా, ప్రభాతవార్త. నవంబర్ 8ః**



అనుముల మండలం పేరూరు గ్రామంలోని అత్యంత పురాతనమైనటువంటి శ్రీస్వయంభూ సోమేశ్వర స్వామి దేవాలయం అధునిక నూతన నిర్మాణం కోసం దేవస్థాన మాజీ చైర్మన్ గాయం భగవాన్‌రెడ్డి మహా మండపానికి మంగళవారం విరాళం అందజేశారు. ఈసందర్భంగా అలయంలో స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించి స్వయంభూ దేవాలయానికి 71,116 రూపాయలను దేవాలయ చైర్మన్ రాయనబోయిన రామలింగయ్యయాదవ్‌కు అందజేశారు. కార్యక్రమంలో అర్చకులు , అలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ముస్లింలకు 12శాతం రిజర్వేషన్లు కల్పించాలి



**మాడ్గులపల్లి, నవంబర్ 8 ప్రభాతవార్త:** తెలంగాణ ముస్లింలకు 12శాతం రిజర్వేషన్ అమలు చేయాలని కోరుతూ 2014లో ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు టీఆర్ఎస్ మెనిఫెస్టోలో పొందుపర్చి ముస్లింలకు 12శాతం రిజర్వేషన్ అమలు చేస్తానని హామీ ఇవ్వడం జరిగిందని ఏఐఎంఐఎం జిల్లా సహాయ కార్యదర్శి సయ్యద్ ఫరూక్ అన్నారు. ముఖ్యమంత్రి హామీ ఇచ్చి ఎనిమిది ఏళ్ళు గడుస్తున్నా రిజర్వేషన్ ఊసేలేదని మంగళవారం మాడ్గులపల్లి మండలం కుక్కడం గ్రామంలో స్థానిక ముస్లిం మైనార్టీలతో కలిసి ప్లే కార్డులు చేతబట్టి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారంలో ఉన్న తెలంగాణ ప్రభుత్వ పెద్దలు ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు రిజర్వేషన్ అమలు చేయకుండా ముస్లిం సమాజానికి ద్రోహం చేస్తున్నారని ఆరోపించారు. రంగనాథ్ సంచార్ కమిటీలు ఇచ్చిన సిఫారస్సులను ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార యక్రమంలో ముస్లిం యువకులు సయ్యద్ అహ్మద్, సయ్యద్, రషీద్, బాబా, నయిం, ఆజంబాబా తదితరులు పాల్గొన్నారు.

# మునుగోడు ఎమ్మెల్యేకు అభినందనలు

**చింతపల్లి నవంబర్ 08 ప్రభాతవార్త**



ఈనెల 3న జరిగిన ఉప ఎన్నికలలో టిఆర్ఎస్ పార్టీనుండి 11,666 ఓట్ల మెజార్టీతో గెలుపొందిన మునుగోడు ఎమె ్మల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంకణాల ప్రవీణ వెంకటరెడ్డిలు మంగళవారం హైద్రాబాద్‌లోని వారి స్వగృహంలో పుష్ప గుచ్చాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. వీరి వెంట నాంపల్లి మండల ఎంపిపి ఎరుదొడ్ల రవీందర్‌రెడ్డి శ్వేత, పలువురు చింతపల్లి మండల నాయకులు చం ద్రశేఖర్‌రెడ్డి తదితరులున్నారు.

# రూ. 2 లక్షలు చెక్కు పంపిణీ

**మఠంపల్లి నవంబర్ 08 ప్రభాతవార్త**



మండలకేంద్రానికి చెందిన వాకిటి ఆంజనేయులు ఇటీవల ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో మరణించడంతోఅతను టిఆర్ఎస్ పార్టీ సాధారణ సభ్యత్వం కలిగి ఉండటంతో ప్రమాద బీమా కింద పార్టీ నుండి రూ.2 లక్షలు మంజూరు కావడంతో మంగళవారం గ్రామ సర్పంచ్ మన్నెం శ్రీనివాసరెడ్డి మృతుడి తండ్రి వాకిటి నాగన్నకు రూ.2 లక్షల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీ సభ్యత్ ్వం తీసుకున్న ప్రతి ఒక ్కరికి వర్తించే విధంగా ప్రతి ఒక్కరికి ప్రమాద బీమా ఇన్సూరెన్స్‌లు చేయడం జరిగిందని, ప్రమాదవశాత్తు ఏమైనా సంభవిస్తే కుటుంబ సభ్యులకు ఆసరాగా ఉండే విధంగా వారికి పార్టీ అధిష్టానం ఎంతో ముందు చూపుతోఇటువంటి కార్యక్రమాలు చేపట్టడం సంతోషదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండలశాఖ అధ్యక్షుడు పిండిప్రోలు రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# చంద్రగ్రహణంతో మట్టపల్లి ఆలయం మూసివేత

**మఠంపల్లి నవంబర్ 08 ప్రభాతవార్త**



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మినరసింహస్వామి ఆలయంలో చ ంద్ర గ్రహణం సందర ్భంగా వివిధ పూజా కార్యక్రమాలు, నిత్య కళ్యాణం అనంతరం ప్రధాన ఆలయంతో పాటు ఉప ఆలయాలైన శివాలయాలను ద్వార బంధనం చేశారు. తిరిగి సాయం త్రం చంద్ర గ్రహణం వీడిన వెంటనే ఆలయ సంప్రోక్షణ, పూజా కార్యక్రమాలు అనంతరం భక్తులకు యదావిధిగా స్వామి వారి దర్శనం ఉంటుందని ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరి విజయ్ కుమార్, మట్టపల్లిరావులు తెలిపారు.

## దూపహాడ్ చర్చిలో కృతజ్ఞతార్పణ కూటములు

పెన్‌పహాడ్ నవంబర్ 08 ప్రభాతవార్త:




మండల పరిధిలోని దూపహాడ్ గ్రామంలోని ఎల్జెఆర్ మెమోరియల్ తెలుగు బాప్టిస్ట్ చర్చిలో 26వ కృతజ్ఞతార్పణ కూటములు సోమవారం ఘనంగా ప్రారంభించగా, మూడు రోజులు జరిగే ఈ కూడికలలో మంగళవారం మండలం పాస్టర్ ఫెలోషిప్ అధ్యక్షులు పేరాల రాజారత్నం పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా సమస్త మానవాళి రక్షణ కోసం యేసుక్రీస్తు ఈ లోకానికి వచ్చారని అన్నారు. గుంటూరు నుండి వచ్చిన దైవసేవకులు రెవరెండ్ పాల్ బెంజిమెన్ దయాకర్ ప్రసంగిస్తూ, క్రీస్తు ఆజ్ఞలను అనుసరించి నడుచుకోవడమే నిజమైన విశ్వాసమని, ఎల్జెఆర్ మెమోరియల్ చర్చ్ సభ్యులు 26 సంవత్సరాల వార్షికోత్సవం నిర్వహించుకోవడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంఘ కాపరి పాస్టర్ దంపతులు గంటెపంగి ఇమ్మానుయేల్, రజిని, సంఘ అధ్యక్షులు నన్నెపంగ ఇశ్రాయేలు, సెక్రటరీ మాతంగి రవి, సంఘ పెద్దలు మేకల సమూయేలు, గుగ్గిళ్ళ మత్తయ్య, నన్నెపంగ సైదయ్య, మేకల యోహాన్, విజయ్, సాగర్, కిరణ్ విజయ్, స్త్రీల అధ్యక్షురాలు మేకల సలోమి సంఘ పెద్దలు, స్త్రీలు చిన్నారులు పాల్గొన్నారు.

## మత్స్య సొసైటీ కమిటీ సభ్యులు టిఆర్ఎస్‌లో చేరిక

మద్దిరాల ప్రభాతవార్త



మంగళవారం గోరెంట్ల గ్రామానికి చెందిన నూతనంగా ఎన్నికైన మత్స్య సొసైటీ కమిటీ సభ్యులు కొండ పెద్ద మల్లయ్య, మామ ఉప్పమ్మ, యనగందుల మల్లమ్మ, గువ్వ లింగయ్య, యామ సైదులు, అల్ల చంద్రయ్య,కొండ వెంకన్న, పెరబోయిన రమేష్, యామ మనిదర్ ,తదితరులు మొత్తం 20 మంది జిల్లా రైతు బంధు సమితి కో ఆర్డినేటర్ రజాక్ సమక్షంలో పార్టీలోకి చేరడం జరిగింది. నూతనంగా చేరిన వారిని గులాబీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో గోరెంట్ల సర్పంచ్ దామర్ల వెంకన్న, ఎంపీటీసీ శిరంశెట్టి వెంకన్న, అధ్యక్షుడు బద్దం అమృత రెడ్డి, ఉప సర్పంచ్ అంగిరేకుల వెంకన్న, ఉమా మహేశ్వర రావు, శిరంశెట్టి అశోక్, శివ, బండి శేఖర్ , వడ్డాణం మధుసూదన్ ,వార్డు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు కృషి చేయాలి

నల్లగొండ అర్బన్ నవంబర్8 ప్రభాతవార్త



కార్యకర్తలందరూటీ టిడిపికి పూర్వ వైభవం తీసుకురావడం కోసం కృషి చేయాలని టీటీడీకి రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ కోరారు. నల్లగొండ జిల్లాకు చెందిన టీటీడీపీ కార్యకర్తలు మర్యాదపూర్వకంగా కాసాని జ్ఞానేశ్వర్‌ను మంగళవారం కలిశారు. ఈ సందర్భంగా కాసాని జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ రాబోయే రోజులలో మనమందరం గ్రామస్థాయిలో పార్టీ పటిష్టత కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ పార్లమెంట్ వాణిజ్య అధ్యక్షులు కూరేల్ల విజయకుమార్.నల్గొండ పార్లమెంట్ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు. కనగల్ మండల ప్రధాన కార్యదర్శి క్రాంతి కంచనపల్లి తదితరులు పాల్గొన్నారు.

## ఛాయా సోమేశ్వర ఆలయంలో ఘనంగా జ్వాలాతోరణం

నల్లగొండ అర్బన్ నవంబర్ 8 ప్రభాతవార్త



నల్లగొండ పట్టణంలోని పానగల్‌లో గల శ్రీ ఛాయా సోమేశ్వర ఆలయంలో కార్తీక పౌర్ణమిని పురస్కరించుకొని జ్వాలా తోరణం ఘనంగా నిర్వహించారు. స్వామివారికి నిరంతరాయముగా అభిషేకములు జరిగినవి. వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా పురాతన దేవాలయాల సేవ ట్రస్ట్, రుద్రసేన ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేశారు. అన్ని శాఖల సహకారంతో జ్వాలతోరణం కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు. జిల్లా నలుమూలల నుండి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. భక్తులు దీపారాధన చేశారు. పట్టణ పుర ప్రముఖులు, నల్గొండ డి.ఎస్.పి నరసింహారెడ్డి దంపతులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ గంట్ల అనంతరెడ్డి, నూల శివప్రసాద్, గుండగోని శ్రీదేవి సోమశేఖర్ గౌడ్, చింత బిక్షపతి,హరిబాబు, భరత్ రెడ్డి, శ్రీనివాస్ శర్మ, బిస్టు రవి, పర్వత్ రెడ్డి, నోముల వెంకటేశ్వర్లు, ఆలయ పూజారులు ఉదయ్ కుమార్, అజయ్ కుమార్లు పాల్గొన్నారు.

## పరమేష్ కుటుంబానికి 10 వేల ఆర్థిక సహాయం

నల్లగొండ అర్బన్ నవంబర్ 8 ప్రభాతవార్త



నల్లగొండ పట్టణం 42వ వార్డ్ గొల్లగూడకు చెందిన దాసరి పరమేష్ అనారోగ్యంతో మరణించగ టిఆర్ఎస్ పార్టీ పట్టణ ప్రెసిడెంట్, ఆర్‌కెఎస్ ఫౌండేషన్ చైర్మన్, 8వ వార్డు కౌన్సిలర్ పిల్లి రామరాజు యాదవ్, మృతదేహంపై పూలమాలు వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి 10 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించి, తన సానుభూతిని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో అల్లి సుభాష్, యాదవ్ జక్కల సత్తయ్య యాదవ్, బత్తుల నరేష్ యాదవ్, కత్తుల హరి, తోల్లకొప్పుల గిరి బోయ శివ గణేష్, బోయ మనోహర్, మైనం మనోహర్, బోయ శంకర్, దాసరి జయంత్ హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రభుత్వం రైతు సంక్షేమానికి కృషి

**మోతే మండలానికి కాళేశ్వరం జలాలనుందించిన ఘనత సీఎం కేసీఆర్‌ది**
**తెలంగాణ ప్రభుత్వం పేదల సంక్షేమానికి కృషి**
**కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్**



**మోతే నవంబర్ 8 ప్రభాతవార్త** తెలంగాణ ప్రభుత్వం రైతు సంక్షేమానికి కృషి చేస్తుందని కోదాడ అభివృద్ధి ప్రదాత, శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. మంగళవారం మోతె మండలంలోని సిరికొండ పిఏసిఎస్ , సర్వారం పిఏసియస్ ఆధ్వర్యంలో మరియు అన్నారుగూడెంలో ఐకెపి ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్ మాట్లాడుతూ, ఎడారిని తలభవించే విధంగా ఉన్న మోతే మండలానికి కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా సాగునీరు అందించడం జరిగిందని ఆయన అన్నారు. తద్వారా మోతే మండలంలో నీటి ఎద్దడి సమస్యను పరిష్కరించామని ఆయన అన్నారు. తద్వారా మోతె మండలం నీళ్లతో శశామలమైందని ఆయన అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తరువాత ప్రజల సౌకర్యార్థం అనేక సౌకర్యాలు కల్పించడం జరిగిందనీ అందులో రైతులకు 24 గంటల ఉచిత కరెంట్, రైతు వేదికలు, రైతు బంధు, ఇలా అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని అన్నారు. రైతులెవ్వరు దళారుల వద్ద మోసపోకుండా ప్రభుత్వమే ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన అన్నారు. రైతులందరూ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఉపయోగించుకోవాలన్నారు. పేదింటి బిడ్డకు పెండ్లికి కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ ద్వారా 100116/- రూపాయలు ఇస్తూ వారికి ఇంటికి పెద్ద దిక్కుగా ముఖ్య మంత్రి నిలిచారని చెప్పారు. అదేవిధంగా సర్వారం గ్రామానికి చెందిన పలువురు లబ్ధిదారులకు ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్లు కొండపల్లి వెంకటరెడ్డి, ముప్పాని శ్రీధర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు శీలం సైదులు, టిఆర్ఎస్ జిల్లా నాయకులు ఏలూరి వెంకటేశ్వరరావు, బుర్ర పుల్లారెడ్డి, ప్రసాద్ రెడ్డి, సర్పంచుల పోరం అధ్యక్షులు నరసింహారావు, ఎంపీటీసీల పోరం అధ్యక్షులు కాంపాటి వెంకన్న, యూత్ అధ్యక్షులు పాషా, టిఆర్ఎస్ మిక్కిలినెని సతీష్, రామకోటి,ఆయా గ్రామాల సర్పంచులు గుండాల గంగులు, వాసంశెట్టి రమేష్, శ్రీనివాస్ రెడ్డి, గాంధీ, పురుషోత్తమరావు, బాబు, యుగంధర్ రెడ్డి, వెంకటేశ్వర్లు, ఎంపీటీసీలు మద్ది మధుసూదన్ రెడ్డి, మేకల శ్రీనివాస్, ఉషారాణి బాబు, సంద్ర మధు, మహేందర్, టిఆర్ఎస్ నాయకులు పల్సు మాల్సూర్, కండక్టర్ వెంకన్న, కారింగుల శ్రీనివాస్, దేవుల, గురికృష్ణ, శివరాంజన్, పిట్టల నగేష్, చంటి, కొండా వెంకన్న, టిఆర్ఎస్ నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రగ్రహణం సందర్భంగా యాదాద్రిలో ఆలయాల మూసివేత

యాదగిరిగుట్ట, నవంబర్ 8 ప్రభాతవార్త







యాదాద్రి శ్రీలక్ష్మి నరసింహ స్వామి ప్రధానాలయం, పాత గుట్ట, శివాలయాలను చంద్రగ్రహణం సందర్భంగా మంగళవారం మూసివేశారు. మొదటగా ఉదయం 3:30 గంటలకు ఆలయాన్ని తెరిచి అష్టోత్తర, అభిషేక, ఇతర పూజ కార్యక్రమాలను నిర్వహించి అన్నకూటమి కార్యక్రమాన్ని అంతరంగికంగా చేపట్టి 8:15 నిమిషములకు ఆలయాన్ని ప్రధాన అర్చకులు నల్లంతిగల్ లక్ష్మీనరసింహాచార్యులు మూసివేశారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో గీత, చైర్మన్ నరసింహమూర్తి, ఇతర అధికారులతో కలిసి మాట్లాడారు. రాత్రి 8 గంటలకు ఆలయాన్ని తెరిచి సంప్రోక్షణ కార్యక్రమం నిర్వహించారు. తిరిగి ఆలయాన్ని మూసివేశారు. మరుసటి రోజు యధావిధిగా కార్యక్రమాలు కొనసాగుతాయని వారు తెలిపారు. బుధవారం 9వ తేదీ యధావిధిగా అన్నదానం, కల్యాణ కట్ట వ్రతమంటపం వాహన పూజలు, ప్రసాద విక్రయాలు కార్యక్రమాలు కూడా కొనసాగుతాయి అన్నారు. గ్రహణం సందర్భంగా యాదాద్రి ఆలయ పరిసర ప్రాంతం పూర్తిగా నిర్మాణస్యంగా మారింది.

## వైకుంఠ చతుర్దశి సందర్భంగా విశేష పూజలు

**రాజాపేట, నవంబర్ 8 ప్రభాతవార్త** కార్తీక పౌర్ణమి పురస్కరించుకొని వైకుంఠ చతుర్దశి సందర్భంగా మంగళవారం విశేషమైన రోజు కావడంతో రాజపేట మండలంలో భక్తులు పూజలు చేశారు ఉసిరి తులసి చెట్టుకు ప్రత్యేక పూజలు చేసి మంగళ హారతులతో ప్రత్యేక దీపాలతో పూజలు నిర్వహించారు. పలువురు భక్తులు ఆలయాల ఆవరణలో తులసి ఉసిరి చెట్టులకు పూజలు చేయడమే కాకుండా ఆలయాలను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు ఉపవాస దీక్షలను రాత్రి విరమించారు. ఉసిరి చెట్టు కింద దీపాలు వెలిగించి ప్రత్యేక పూజలు నిర్వహించారు రాజపేటలోని పట్టణ ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి పెద్ది సంతోష్ కుటుంబం ఉసిరి చెట్టు కింద ప్రత్యేక పూజలు చేశారు.

## శతకోటి హరే రామ నామ జబ యజ్ఞం కరపత్ర ఆవిష్కరణ

రాజాపేట, నవంబర్ 8 ప్రభాతవార్త

రాజపేటకు చెందిన భక్తులు సోమవారం వరకు ఆశ్రమం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శతకోటి హరే రామ నామ జపం కరపత్రాన్ని ఆవిష్కరించారు .ఈ సందర్భంగా శ్రీ పాండురంగ ఆశ్రమం కు వెళ్లి నగర సంకీర్తన చేపట్టి జప యజ్ఞల వివరాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచి బెజగం రాజేశ్వర్, మార్త జగదీశ్వర్ బెజుగం నాగభూషణం,నంగునూరి రాజు, బెజగం శేఖర్ ,గంగిశెట్టి రాజు, శ్రీను ఉప్పల ,శ్రీను బిర్రు, బాల కిషన్ ,బిర్రు సుదర్శన్, నమిల బాలకిషన్, బిర్రు శ్రీనివాసులు కాసోజు, బ్రహ్మచారి ఉప్పల రమేష్ తదితరులున్నారు.

## జెండాను స్వీకరించిన రాజపేట శాఖ

**రాజాపేట, నవంబర్ 8 ప్రభాతవార్త** మర్కుకు శ్రీ పాండురంగ స్వామివారి ఆశ్రమ భక్త బృందంగా గుర్తించబడుతూ సోమవారం ఆశ్రమ గురువులచే రాజపేట శాఖవారు జెండాను స్వీకరించారు. ఈ సందర్భంగా శ్రీధర్ పంతులు ప్రత్యేక పూజలు చేసి ఆశీర్వచనాలంబించి జెండాను అప్పగించారు. ఏకాదశి రోజు వారంలో ఏదైనా ఒక రోజు సంకీర్తనలు భజనలు చేయాలని భక్తుల సంఖ్యను ఎప్పటికప్పుడు పెంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచి బెజిగం రాజేశ్వర్, మార్త జగదీశ్వర్, బెజగం భూషణం, తదితరులున్నారు.

## భక్తి శ్రద్ధలతో కార్తీక పౌర్ణమి వేడుకలు

ప్రభాతవార్త నల్లగొండ



పరమశివుడికి ఎంతో ప్రీతికరమైన రోజు కార్తీక పౌర్ణమి. అదేవిధంగా విష్ణుమూర్తికి కూడా ఈ రోజు ఇష్టమైనదని భక్తుల ప్రగాఢ విశ్వాసం. కార్తీక పౌర్ణమి పర్వదిన వేడుకలను నల్లగొండ జిల్లా వ్యాప్తంగా మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. భక్తులతో కళకళలాడే దేవాలయాలు, కనువిందు చేసే దీపకాంతులు. ఆధ్యాత్మిక ఆనందాన్నిచ్చే శివకేశవ నామస్మరణలు, పట్టుదుస్తుల్లో సంప్రదాయానికి ప్రతీకంగా నిలిచే ఆడపడుచులు.. ఇలా కార్తీక పౌర్ణమి వేళ కనువిందు చేసే మనోహర దృశ్యమాలిక. అన్ని మాసాల్లో కెల్లా కార్తీక మాసం ఎంతో విశిష్టమైనదని, మాసంలో ప్రతిరోజు కూడా ఎంతో విశిష్టతను కలిగివుంటుందని ఈ మాసంలో చేసిన పూజలు పరమశివుడికి చేరుతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం. జిల్లా వ్యాప్తంగా కార్తీక పౌర్ణమి సందర్భంగా సోమవారం సాయంత్రం నుంచే భక్తులు తలంటు స్నానాలను, నదీ స్నానాలను ఆచరించి ఆలయాలను సందర్శించారు. మహిళలు పెద్దఎత్తున ఆలయాలను సందర్శించి డొల్లలు, పిండితో తయారుచేసిన దీపాంతలు, కుందులలో జ్యోతులను తయారు చేసి ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ప్రసిద్ధిగాంచిన దేవాలయాలులో భక్తులు శివనామస్మరణతో మారుమోగాయి. భక్తులు తమ ఇళ్లలో గణపతి ఆరాధన, సత్యనారాయణస్వామి వ్రతం ఆరాధన వంటి కార్యక్రమాలను నిర్వహించారు. దేవాలయాలు దీపాలతో, విద్యుత్ బల్బులతో సుందరంగా ముస్తాబు చేశారు. కార్తీక మాసం సందర్భంగా వివిధ మాలధారణ చేసి భక్తులు ఓం నమ: శివాయా, స్వామియే శరణం అయ్యప్ప అంటూ భగవన్నామ స్మరణలతో ఆలయాలు మారుమోగాయి.

## గేదెకు ఆటో తగిలిందని డ్రైవర్‌పై దాడి

**చికిత్స పొందుతున్న ఆటో డ్రైవర్ గెల్వయ్య**
**దేవరకొండ నవంబర్ 08 ప్రభాతవార్త:**



ఆటో తన గేదెకు తగిలిందని నలుగురు వ్యక్తులు ఇంటికి వెళ్లి ఆటో డ్రైవర్ పై భౌతిక దాడికి దిగిన సంఘటన సోమవారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది, దేవరకొండ మండలం ఎల్లారెడ్డి బావి గ్రామానికి చెందిన కొండపల్లి గెల్వయ్య (36) తమ జీవనోపాధి కొరకు రోజువారి మాదిరిగానే ఎల్లారెడ్డి బావి నుండి నాగర్ కర్నూల్ జిల్లా చారగొండ కు ఆటో నడుపుతూ జీవనం కొనసాగిస్తున్నాడు, ఆదివారం చారకొండ నుండి సాయంత్రం వస్తుండగా డిండి మండలం ఎర్రగుంటపల్లి గ్రామం వద్ద గేదె రోడ్డు దాటుతుండగా ప్రమాదం సమయంలో ఆటో డ్రైవర్ చాకచక్యంగా వ్యవహరించడంతో గేదెకు ప్రాణాపాయం తప్పడంతో ఆటో డ్రైవర్ కొండపల్లి గెల్వయ్య తమ స్వగ్రామమైన ఎల్లారెడ్డి బావి ఇంటికి వచ్చాడు, దీంతో సదరు వ్యక్తులు మెల్ల తిరుపతయ్య, మెల్ల రామకృష్ణ, మెల్ల సాయి, కడారి రమేష్ లు తమ బైకులపై వెంబడించి ఇంట్లో ఉన్న గెల్వయ్య పై దుర్భాషలాడుతూ ఆసభ్య పదాజాలాలతో ఏకంగా భౌతిక దాడికి పాల్పడి రాళ్లతో ,కర్రలతో కొట్టి తీవ్రంగా గాయపరిచినట్లు గెల్వయ్య కుటుంబ సభ్యులు గ్రామస్తులు తెలిపారు, గెల్వయ్య భార్య తమ భర్తపై దాడి చేయొద్దు అని కాళ్లపై పడి వేడుకున్న వినకుండా క్రూరంగా ప్రవర్తించారంటూ భార్య కన్నీరు పెట్టుకుంది, తీవ్రంగా గాయపడ్డ గెల్వయ్యను కుటుంబ సభ్యులు దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు, జరిగిన ఘటనకు సంబంధించి బాధితుడు , కుటుంబ సభ్యులు సోమవారం దేవరకొండ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు,

## ఇండియన్‌పాలిటి:

రాజ్యాంగ ప్రవేశిక:
ప్రవేశిక రాజ్యాంగానికి ఉపోద్ఘాతం, పీఠిక, మాతృక వంటిది.
భారత రాజ్యాంగం ప్రవేశికతో ప్రారంభమవుతుంది.
1946, డిసెంబరు 13న రాజ్యాంగ పరిషత్‌లో జవహర్‌లాల్‌నెహ్రూ ప్రవేశపెట్టిన లక్ష్యాలు ఆశయాల తీర్మానం ప్రవేశికకు మూలాధారం.
భారతదేశ సామాజిక, ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక పునాదులను ఆధారం చేసుకుని, భవిష్యత్తులో మన రాజ్యాంగం సాధించాల్సిన లక్ష్యాలు, ఆశయాలను రాజ్యాంగ నిర్మాతలు భారత రాజ్యాంగ పీఠికలో పొందుపరిచారు.

ప్రవేశికకు ప్రేరణ:
అమెరికా రాజ్యాంగం:
రాజ్యాంగ ప్రవేశికను అమెరికా నుంచి గ్రహించారు.. అమెరికా రాజ్యాంగం కూడా ప్రవేశికతోనే మొదలవుతుంది.
ఫ్రెంచి విప్లవం: ప్రవేశికకు మూలాధారమైన స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం, న్యాయం అనే భావనలను ఫ్రెంచి విప్లవం నుంచి తీసుకోవడం జరిగింది.
రష్యా విప్లవం: సాంఘిక, ఆర్థిక, రాజకీయ న్యాయం అనే ఆదర్శాలను రష్యా విప్లవం నుంచి సంగ్రహించాం.
లక్ష్యాల తీర్మానం: జవహర్‌లాల్ నెహ్రూ అందించిన చారిత్రక లక్ష్యాల, ఆశయాల తీర్మానం రాజ్యాంగ రూపకర్తల ప్రవేశికను రూపొందించడంలో దిక్సూచిలా పనిచేసింది.

ప్రవేశిక:
భారతదేశ ప్రజలమైన మేము భారతదేశాన్ని సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యంగా నిర్మించుకోవడానికి పౌరులందరికి
-సాంఘిక, ఆర్థిక, రాజకీయ న్యాయాన్ని
-ఆలోచన, భావప్రకటన, విశ్వాసం, ధర్మం ఆరాధనల్లో స్వాతంత్ర్యాన్ని చేకూర్చడానికి,
-వారందరిలో వ్యక్తి గౌరవాన్ని, జాతి ఐక్యతను, అఖండతను సంరక్షిస్తూ సౌభ్రాతృత్వాన్ని పెంపొందించడానికి సత్యనిష్ఠపూర్వకంగా తీర్మానించుకుని 26, నవంబరు 1949న మన రాజ్యాంగ పరిషత్తులో పరిగ్రహించి, శాసనంగా రూపొందించుక్ను ఈ రాజ్యాంగాన్ని మాకు మేము సమర్పించుకుంటున్నాం..

ప్రవేశిక అర్థవివరణ:
భారత రాజ్యాం ప్రవేశికను నాలుగు విభాగాలుగా విభజించి అధ్యయనం చేయవచ్చు.
1. అధికారానికి మూలం: భారత ప్రజలమైన మేము చిత్తశుద్ధితో ఈ రాజ్యాంగాన్ని రూపొందించి, అంగీకరించి, చట్టరూపంగా మాకు మేము సమర్పించుకుంటున్నాం. దీని ప్రకారం భారత రాజ్యాంగం ప్రజలకు బాధ్యత వహించే వ్యవస్థను రూపొందించింది. అన్ని ప్రభుత్వ వ్యవస్థల అధికారానికి మూలం ప్రజలు.
2. ప్రభుత్వ స్వరూపం: సార్వభౌమ, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్రగా పేర్కొన్నారు.
సార్వభౌమాధికారం:
భారతదేశం 1947, ఆగస్టు 15న సర్వస్వతంత్ర దేశంగా అవతరించింది. దీని ప్రకారం మన దేశ అంతరంగిక వ్యవహారాల్లో ఇతర దేశాలు జోక్యం చేసుకోకూడదు. ప్రపంచ దేశాలతో స్నేహం, శాంతి, విశ్వమానవ సౌభ్రాతృత్వం కోసం ఐక్యరాజ్యసమితిలో మనం సభ్యత్వం తీసుకున్నాం. అంతర్జాతీయ సంస్థల్లో భారతదేశం సభ్యత్వం తీసుకున్నప్పటికీ భారతదేశ సార్వభౌమత్వానికి ఎలాంటి ఆటంకం ఉండదు.
సామ్యవాదం:
1955లో ఆవడి జాతీయ కాంగ్రెస్ సమావేశంలో సామ్యవాద తరహా ప్రజాస్వామ్యం తమ లక్ష్యం అని మన తొలి ప్రధాన మంత్రి జవహర్‌లాల్ నెహ్రూ ప్రకటించారు. ఇందిరాగాంధీ ప్రభుత్వం 1976లో 42వ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా ప్రవేశికను సవరించి సామ్యవాద అనే పదాన్ని రాజ్యాంగానికి చేర్చింది. దీనిని సోవియేట్ యూనియన్ నుంచి తీసుకున్నారు. సామ్యవాదం అంటే ఆర్థిక న్యాయాన్ని, సమానత్వాన్ని సాధించి, వనరులను సామాజిక ప్రయోజనాలకు వినియోగించడం.
1982లో సుప్రీంకోర్టు డి.ఎస్.నకార వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసులో తీర్పుచెబుతూ, ఆర్థిక, సాంఘిక, జీవన ప్రమాణాల అసమానతలను రూపుమాపడం, కార్మికుందరికీ పుట్టినప్పటి నుంచి చనిపోయేంత వరకు సరైన జీవన ప్రమాణాన్ని సమకూర్చడమే సామ్యవాద లక్ష్యం.